ప్రజాజ్యోతి
నిజామాబాద్
కామారెడ్డి
శుక్రవారం । 14 । మార్చి । 2025 । పేజీలు: 4

### రాజకీయ పార్టీలతో క్రమం తప్పకుండా

# సమావేశాలు నిర్వహించాలి

### రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి సి.సుదర్శన్




**కామారెడ్డి ప్రజాజ్యోతి ప్రతినిధి మార్చి 13.** ఓటరు జాబితా, ఎన్నికల నిర్వహణ తదితర వాటితో ముడిపడిన అంశాల గురించి చర్చించేందుకు వీలుగా గుర్తింపు పొందిన రాజకీయ పార్టీలతో క్రమం తప్పకుండా సమావేశాలు నిర్వహించాలని రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి సి.సుదర్శన్ అన్నారు. జిల్లా కలెక్టర్లు, ఈ.ఆర్.ఓలతో గురువారం హైదరాబాద్ నుండి ఆయన వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష నిర్వహించారు. జిల్లా ఎన్నికల అధికారులుగా వ్యవహరించే కలెక్టర్లతో పాటు ఈ.ఆర్.ఓలు తమతమ స్థాయిలలో పొలిటికల్ పార్టీ మీటింగ్ లు ఏర్పాటు చేసి అప్ డేట్స్ అందించాలన్నారు. సమావేశాల తేదీ, సమయాన్ని ఖరారు చేస్తూ ముందస్తుగానే రాజకీయ పార్టీల ప్రతినిధులకు తెలియజేయాలన్నారు. సమావేశంలో చర్చించిన అంశాలు, చేసిన తీర్మానాలను రిజిస్టర్లలో

..మిగతా 2లో

### గ్రామీణ ప్రాంత నియోజక వర్గాలలో

# అడ్వాన్స్డ్ టెక్నాలజీ సెంటర్లు

### రాష్ట్ర ఉపాధి కల్పన, శిక్షణ శాఖ ప్రిన్సిపల్ సెక్రెటరీ సంజయ్ కుమార్ కలెక్టర్లతో జూమ్ మీటింగ్ ద్వారా సమీక్ష



**కామారెడ్డి ప్రజాజ్యోతి ప్రతినిధి మార్చి 13** యువతలో వృత్తి నైపుణ్యాలను పెంపొందించేందుకు వీలుగా రాష్ట్ర ప్రభుత్వం ఉపాధి కల్పన, శిక్షణ శాఖ ఆధ్వర్యంలో నూతనంగా గ్రామీణ నియోజకవర్గాలలో అడ్వాన్స్డ్ టెక్నాలజీ సెంటర్లను (ఏటీసీ) ఏర్పాటు చేయాలని సంకల్పించిందని ఆ శాఖ ప్రిన్సిపల్ సెక్రెటరీ సంజయ్ కుమార్ వెల్లడించారు. గురువారం ఆయన జిల్లా కలెక్టర్లతో జూమ్ మీటింగ్ ద్వారా సమీక్ష నిర్వహించారు. ఇప్పటికే రాష్ట్రంలో 70 ఏటీసీ కేంద్రాల నిర్మాణాలు వివిధ దశల్లో కొనసాగుతున్నాయని గుర్తు చేశారు. ఇదే తరహాలో ఐ.టి.ఐ, ఏ.టీ.సీ సెంటర్లు లేని ప్రతి గ్రామీణ ప్రాంత అసెంబ్లీ సెగ్మెంట్ లో కనీసం ఒకటి చొప్పున అడ్వాన్స్డ్ టెక్నాలజీ సెంటర్లను ఏర్పాటు చేయాలని ప్రభుత్వం నిర్ణయించిందని తెలిపారు. దీనిని దృష్టిలో పెట్టుకుని ఏటీసీ సెంటర్ల నిర్మాణానికి అనువైన ప్రదేశం, స్థలాన్ని గుర్తిస్తూ సమగ్ర వివరాలతో కూడిన నివేదికలను త్వరితగతిన సమర్పించాలని కలెక్టర్లకు సూచించారు. రాష్ట్రంలో సుమారు 45 ఏటీసీ కేంద్రాలను గ్రామీణ ప్రాంత నియోజకవర్గాలలో నెలకొల్పాలని ప్రభుత్వం నిర్దేశించిందని అన్నారు. రోడ్డు, రవాణా వసతితో పాటు సమీపంలో పరిశ్రమలు ఉన్న స్థలాలను ఎంపిక చేస్తే ఏటీసీ

..మిగతా 2లో

# బిచ్కుందలో రేషన్ షాప్ సీజ్





ప్రజా జ్యోతి జుక్కల్ ఆర్సీ మార్చి 13 బిచ్కుంద మండల కేంద్రంలోని 20వ నంబర్ గల రేషన్ దుకాణాన్ని గురువారం సీజ్ చేసినట్లు ఆర్ఐ రవీంద్రనాథ్ తెలిపారు.ఆయన విలేకరులతో మాట్లాడుతూ... పేదలకు అందించాల్సిన రేషన్ బియ్యం ప్రజలకు పంపిణీ చేయకుండా, ఎలాంటి రికార్డులు లేకుండా సదరు రేషన్, డీలర్ ఇన్చార్జిగా ఉన్నటువంటి  గుండె కల్లూరు గ్రామంలో 36 కింటల్లా 66 కిలోల రేషన్ బియ్యం తక్కువ రావడంతో తనిఖీ చేసి రేషన్ దుకాణాన్ని సీజ్ చేయడం జరిగిందన్నారు. స్వాధీనం చేసిన రికార్డులను తహశీల్దార్ కు అప్పగిస్తామన్నారు.

### అనుమతి లేని

# ఇసుక ట్రాక్టర్లు సీజ్

కామారెడ్డి ప్రజాజ్యోతి ప్రతినిధి (మాచారెడ్డి) మార్చ్ 13. పాల్వంచ మండలం గురువారం ఉదయం బండ రామేశ్వర్ పల్లి వాగు నుండి ఎలాంటి అనుమతి లేకుండా అక్రమంగా ఇసుకను తరలిస్తున్న మూడు ట్రాక్టర్లను పట్టుకొని సీజ్ చేసి కేసులు నమోదు చేయడం జరిగిందని ఎస్ఐ అనిల్ తెలిపారు అనుమతి లేకుండా ఇసుక తరలిస్తే కేసు నమోదు చేసి చట్టప్రకారం చర్యలు తీసుకోబడతాయని మండల ప్రజలు గమనించి పోలీసులకు సహకరించాలని అన్నారు.






### రాజకీయ పార్టీలతో క్రమం తప్పకుండా

## సమావేశాలు నిర్వహించాలి

మొదటి పేజీ తరువాయి...

నమోదు చేయాలని, సమావేశాల వివరాలను సీఈఓ కార్యాలయానికి, గుర్తింపు పొందిన పార్టీల ప్రధాన కార్యాలయాలకు కూడా పంపించాలని సూచించారు. కాగా, ఓటరు జాబితా సవరణకు సంబంధించి కొత్తగా వచ్చిన దరఖాస్తులను వెంటదివెంట పరిశీలిస్తూ సకాలంలో పరిష్కరించాలని సీ.ఈ.ఓ సూచించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్ మాట్లాడుతూ, సిఈఒ ఆదేశించిన మేరకు సమావేశం వివరాలు, మినిట్స్ రాజకీయ పార్టీల ప్రతినిధులకు తెలియజేస్తూ, సిఈఒ కార్యాలయానికి సమర్పిస్తామని తెలిపారు. ఈ వీడియో కాన్ఫరెన్స్ లో అదనపు కలెక్టర్లు వి.విక్టర్, డి.శ్రీనివాస్ రెడ్డి, ఎన్నికల విభాగం పర్యవేక్షకులు సరళ, నాయాబ్ తహసీల్దార్ అనీల్, తదితరులు పాల్గొన్నారు.



## పరీక్షా మెటీరియల్ అందజేత

### మాజీ జెడ్పిటిసి నా రెడ్డి మోహన్ రెడ్డి

**రామారెడ్డి మార్చ్ 13 (ప్రజా జ్యోతి)** రామారెడ్డి మండల కేంద్రంలో కస్తూర్బా గర్ల్స్ హాస్టల్లో గురువారం నా రెడ్డి స్వచ్ఛంద సంస్థ నుండి మాజీ జెడ్పిటిసి కాంగ్రెస్ పార్టీ జిల్లా ఫ్లోర్ లీడర్ నా రెడ్డి మోహన్ రెడ్డి ఆదేశాల మేరకు ఎగ్జామ్స్ ప్యాడ్ పంపిణీ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో పోతుల చిన్న భాస్కర్ రెడ్డి, చింతకుంట కిషన్,పాఠశాల సిబ్బంది, పాల్గొని మాజీ జడ్పిటిసి నా రెడ్డి స్వచ్ఛంద సంస్థకు కృతజ్ఞతలు తెలియజేయడం జరిగింది.



## సమయపాలన పాటించని పశు వైద్య సిబ్బంది

**నాగిరెడ్డిపేట్,మార్చి 13(ప్రజాజ్యోతి):** నాగిరెడ్డిపేట మండలంలోని వివిధ గ్రామాలకు అందుబాటులో ఉండేలా ప్రభుత్వం పశువైద్యశాలను మండలంలో ఏర్పాటు చేసి సిబ్బందిని నియమించింది. కాగా సిబ్బంది పనితీరు భిన్నంగా ఉంది. ప్రభుత్వ నియమ నిబంధన ప్రకారం ఉదయం 9 గంటల నుంచి సాయంత్రం 4 వరకు ఉండాల్సిన పశువైద్య సిబ్బంది మధ్యాహ్నం అయిందంటే చాలు ఆసుపత్రికి తాళం వేసి వెళ్ళిపోతున్నారు. గురువారం పాడి రైతులు తమ పశువులను వచ్చిన రోగాలను గురించి వైద్యశాలకు వెళ్తే అక్కడ తాళం వేసి ఉందని రైతులు తెలిపారు. ప్రభుత్వం ఇక్కడ ఒక వైద్యుడితో పాటు సహాయక వైద్యుడిని మరొక సహాయక సిబ్బందిని నియమించిన సేవలు అందించడంలో సిబ్బంది నిర్లక్ష్యంతో ప్రభుత్వ ఆశయాలకు అనుగుణంగా సేవలు అందించలేకపోతున్నారని స్థానికుల నుంచి విమర్శలు వినిపిస్తున్నాయి. ఇకనైనా ఉన్నతాధికారులు స్పందించి వైద్య సిబ్బంది సమయ పాలన పాటించేలా సిబ్బందిపై చర్యలు తీసుకోవాలని పాడి రైతులు కోరుతున్నారు.

### గ్రామీణ ప్రాంత నియోజక వర్గాలలో

# అడ్వాన్స్డ్ టెక్నాలజీ సెంటర్లు

మొదటి పేజీ తరువాయి...

కేంద్రాలలో విద్యార్థులు ప్రవేశాలు పొందేందుకు, ఇన్ స్ట్రక్టర్లు సులువుగా రాకపోకలు సాగించేందుకు వీలుంటుందని సూచించారు. అంతేకాకుండా స్థానిక పరిశ్రమలకు చేరువలో ఏటీసీలను ఏర్పాటు చేసినట్లయితే, సంబంధిత పారిశ్రామిక అంశాలతో కూడిన ట్రేడ్లలో యువతకు శిక్షణ అందించేలా ప్రణాళికలు చేపట్టవచ్చని అన్నారు. తద్వారా శిక్షణ పూర్తి చేసుకున్న వెంటనే యువతకు స్థానిక పరిశ్రమలలో ఉపాధి అవకాశాలు లభించేందుకు దోహదపడినట్లు అవుతుందన్నారు. చర్చించిన అన్ని అంశాలను పరిగణలోకి తీసుకుంటూ అనువైన ప్రదేశాలలో అందుబాటులో ఉన్న స్థలాల వివరాలతో కూడిన నివేదికలను వెంటనే సమర్పించాలని ప్రిన్సిపల్ సెక్రెటరీ కలెక్టర్లను కోరారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్ మాట్లాడుతూ, జిల్లాలోని కామారెడ్డి, బాన్సువాడ నియోజక వర్గాల్లో ఐ.టీ. ఐ. ల ఏర్పాటుకు అవసరమైన రెండు ఎకరాల చొప్పున భూములను గుర్తించి ప్రతిపాదనలు సమర్పిస్తామని తెలిపారు. ఎల్లారెడ్డి నియోజక వర్గంలోని బిచ్కుంద మండల కేంద్రంలో ఐ.టీ.ఐ. ఉన్నదని తెలిపారు. ఈ జూమ్ కాన్ఫరెన్స్ లో కార్మిక శాఖ సహాయ కమిషనర్ ఏం.కోటేశ్వర్లు, కలెక్టరేట్ సెక్షన్ పర్యవేక్షకులు , తదితరులు పాల్గొన్నారు.

# ఎస్పీ ఆధ్వర్యంలో వాహనాల తనిఖీలు

### మద్యం సేవించి వాహనాలు నడిపితే కఠిన చర్యలు తప్పవు

### జిల్లా ఎస్పి యం.రాజేష్ చంద్ర





**కామారెడ్డి ప్రజాజ్యోతి ప్రతినిధి మార్చి 13.** నిజం సాగర్ చౌరస్తా, నరసన్నపల్లి చౌరస్తా (కామారెడ్డి కమాన్) వద్ద గురువారం జిల్లా ఎస్పీ ఆధ్వర్యంలో వాహనాలను తనిఖీ నిర్వహించారు. ఈ తనిఖీల్లో నెంబర్ ప్లేట్లు లేకుండా తిరిగే వాహనాలపై, ర్యాష్, మైనర్ డ్రైవింగ్‌లపై ప్రత్యేక దృష్టి సాధించారు.

మద్యం సేవించి వాహనాలు నడిపితే కఠిన చర్యలు తప్పవని జిల్లా ఎస్పి యం.రాజేష్ చంద్ర వాహనదారులకు సూచించారు. నిజాంసాగర్ చౌరస్తాలో వెహికల్ చెకింగ్ చేస్తున్న టౌన్ ఎస్.హెచ్.ఓ చంద్రశేఖర్ రెడ్డి, సిబ్బందికి, నరసన్నపల్లి చౌరస్తా దగ్గర వె[illegible] దేవునిపల్లి ఎస్సై కి , సిబ్బందికి జిల్లా ఎస్పీ మాట్లాడి పలు సూచనలు చేశారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్‌పి మాట్లాడుతూ రోడ్డు ప్రమాదాల నివారణకోసం వాహనాదారులు తప్పకుండా ట్రాఫిక్ రూల్స్ పాటించాలని, తప్పనిసరిగా హెల్మెట్, సీట్ బెల్ట్ ధరించాలని సూచించారు, ఏట్టి పరిస్థితుల్లోనూ మద్యం సేవించి వాహనాలు నడపరాదని, నెంబర్ ప్లేట్ లేకుండా వాహనాలు నడుపుతున్న వారిలో యువతే ఎక్కువని, ఈ విషయంలో తల్లిదండ్రులు తమ పిల్లలను అప్రమత్తం చేయాలని కోరారు. లైసెన్సు, నంబర్ ప్లేట్ నంబర్ సక్రమంగా లేని, [illegible] వాహనాలను గుర్తించేందుకు తనిఖీలు చేస్తున్నామని పట్టుబడిన వాహనాలపై అయా పోలీస్ స్టేషన్లలో కేసులు నమోదు చేస్తున్నట్లు తెలిపారు. మైనర్ డ్రైవింగ్, ర్యాష్ డ్రైవింగ్ చేయరాదని అన్నారు. మైనర్లకు వాహనాలు ఇచ్చినా కఠిన చర్యలు తీసుకుంటామని అదే విధంగా ప్రతి వాహనదారుడు తప్పని సరిగా ట్రాఫిక్ నియమాలు పాటించి, రోడ్డు నిబంధనలు పాటించి సురక్షితంగా వారి వారి గమ్యస్థానాలను చేరుకోవాలని సూచించారు. ఎస్పి తోపాటు జిల్లా స్పెషల్ బ్రాంచ్ ఇన్స్పెక్టర్ తిరుపయ్య తదితరులు ఉన్నారు.

### మహాజనసభలో కనిపించని

# మహిళా పాలకవర్గ సభ్యులు






**నాగిరెడ్డిపేట్,మార్చి13 (ప్రజాజ్యోతి):** మాల్తుమ్మెద ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం మహాజన సభలో మహిళా పాలకవర్గ సభ్యులు లేకుండానే సమావేశమును అధ్యక్షుడు దుందిగల్ల నర్సింలు గురువారం నిర్వహించారు.ఈ సందర్భంగా సొసైటీ పాలకవర్గంకు ప్రభుత్వం ఎన్నికలు నిర్వహించి ఎన్నుకున్న ముగ్గురు మహిళా సభ్యులు హాజరుకాకుండా సమావేశం నిర్వహించడంతో సభ్యులు పాలకవర్గ సభ్యులు నిలదీశారు.వారి స్థానంలో వారి కుటుంబ సభ్యులు హాజరై సమావేశం నిర్వహించడంతో అధ్యక్షుడిపై, సంఘం కార్యదర్శి పై ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రభుత్వం మహిళలకు సముచిత స్థానం కల్పిస్తుంటే ఈ పాలకవర్గం అడ్డుకుంటుందని వారు తెలిపారు.

# తెలంగాణ సాయుధ పోరాట యోధుడు బి.ఎన్. రెడ్డి!

## మార్చి 15 బి.ఎన్.రెడ్డి జయంతి

జె.జె.సి.పి. బాబూరావు..
రీసెర్చ్ స్కాలర్



**రామారెడ్డి మార్చ్ 13 (ప్రజా జ్యోతి)** భూమి కోసం, భుక్తి కోసం, విముక్తి కోసం సాగిన తెలంగాణ సాయుధ పోరాటం నిత్యనూతన చైతన్య ప్రవంతిగా వెలుగొందుతూనే ఉంది. ఆ తెలంగాణ సాయుధ పోరాటంలో భీంరెడ్డి నర్సింహారెడ్డి 'బి.ఎన్.రెడ్డి'గా ప్రాచుర్యం పొందారు. 'దున్నేవాడిదే భూమి' అంటూ నినదించి వంద ఎకరాల స్వంత భూమిని పేద ప్రజలకు పంచిన నిస్వార్ధ త్యాగశీలి బి.ఎన్.రెడ్డి. అనేక ప్రజా పోరాటాల్లో ఆయన నడుం బిగించి పేదల అభ్యున్నతి కోసం అహర్నిశలు ఉద్యమించారు.

### తెలంగాణ సాయుధ పోరాట నాయకులలో ఒకరుగా...!

నిలిచిన బి.ఎన్. రెడ్డి ఉమ్మడి నల్లగొండ జిల్లాలోని ( ప్రస్తుత సూర్యాపేట జిల్లా ) తుంగతుర్తి మండలం కర్విరాల కొత్తగూడెంలో వందలాది ఎకరాలు కలిగిన భూస్వామ్య కుటుంబంలో 1922 మార్చి 15 నాడు భీంరెడ్డి రాంరెడ్డి, చొక్కమ్మ దంపతులకు జన్మించారు. ఆయన భూస్వామ్య కుటుంబంలో జన్మించినసూ ఆలోచనలు, ఆశయాలు మాత్రం సమ సమాజం వైపుగా పయనింపజేయడంతో క్రమంగా ఆయన తెలంగాణ సాయుధ పోరుబాట దిశగా ముందుకు సాగారు. స్థానిక భూస్వామ్యుల, జమీందారుల నిరంకుశత్వానికి, వెట్టిచాకిరి విధానానికి వ్యతిరేకంగా మరియు రజాకారుల అరాచకాలకు, ఆకృత్యాలకు వ్యతిరేకంగా ప్రారంభమైన తెలంగాణ సాయుధ పోరాటంలో 'తెలంగాణ ఉద్యమానికి సాయుధ సేనాని'గా నిలిచి ఉద్యమ చివరి దశ వరకు ఆయన వీరోచిత పోరాటం సాగించారు.

### బి.ఎన్.రెడ్డి భారత కమ్యూనిస్ట్ పార్టీ ( సి.పి.ఐ )..!

లో చేరి క్రమంగా కీలక బాధ్యతలు నిర్వహించారు. 1957 లో తుంగతుర్తి నియోజకవర్గం నుండి బి.ఎన్.రెడ్డి శాసన సభ్యునిగా గెలుపొందారు. భారత కమ్యూనిస్టు పార్టీ చీలిన తర్వాత ఆయన భారత కమ్యూనిస్టు పార్టీ (మార్క్సిస్ట్ ) లో చేరారు. 1967 లో సూర్యాపేట నియోజకవర్గం నుండి శాసన సభ్యునిగా గెలుపొందారు. 1971 లో జరిగిన లోక్ సభ ఎన్నికల్లో బి.ఎన్.రెడ్డి సి.పి.ఎం పార్టీ నుంచి మొదటిసారి పోటీచేసి పార్లమెంట్ సభ్యుడుగా విజయం సాధించారు. 1977 మరియు 1980 లలో జరిగిన లోక్ సభ ఎన్నికల్లో బి.ఎన్.రెడ్డి ఓటమి చెందినసూ 1984 లో జరిగిన లోక్ సభ ఎన్నికల్లో నాలుగో సారి పోటీచేసి రెండోసారి పార్లమెంట్ సభ్యుడుగా విజయం సాధించారు. ఆ తర్వాత 1989 లో జరిగిన లోక్ సభ ఎన్నికల్లో బి.ఎన్.రెడ్డి మరోసారి ఓటమి చెందినసూ ఆ తర్వాత 1991 లో జరిగిన లోక్ సభ ఎన్నికల్లో ఆరవసారి పోటీచేసి మూడోసారి పార్లమెంట్ సభ్యుడుగా విజయం సాధించారు. ఆ రకంగా ఆయన రెండుసార్లు శాసన సభ్యుడు గాను మరియు మూడు సార్లు పార్లమెంట్ సభ్యుడు గాను గెలుపొంది సరికొత్త చరిత్రని సృష్టించారు. అసెంబ్లీ మరియు పార్లమెంటు సమావేశాలకు బి.ఎన్.రెడ్డి ఎప్పుడూ ప్రభుత్వ వాహనాల లోనే ప్రయాణించారు. అసెంబ్లీ మరియు పార్లమెంటులలో సామాన్యులు ఎదుర్కొంటున్న అనేక సమస్యలను ఆయన లేవనెత్తి వాటి పరిష్కారాల దిశగా ముందుకు సాగి భావితరాలకు ఆదర్శంగా నిలిచారు. ఆయన తన 'పాతిక సంవత్సరాల పాటు మచ్చలేని కమ్యూనిస్టు ప్రజాప్రతినిధి'గా పేరు ప్రఖ్యాతులు పొందారు. ఈ తరం రాజకీయ నేతలు అలాంటి నేతల జీవితాల నుంచి ఆదర్శాలు స్వీకరించి పాటించాల్సిన అవసరం ఎంతైనా ఉంది.

### 'సామాజిక న్యాయం లక్ష్యంగా'..!


రాజ్యాధికారం కోసం రాజీలేని పోరాటం సాగించాలి' అని బి.ఎన్.రెడ్డి 1996 లో సూర్యాపేట పట్టణంలో భారీ ప్రదర్శనను నిర్వహించారు. ఆయన 1997 లో సి.పి.ఎం పార్టీని విడనాడి సి.పి.ఎం ( బి.ఎన్) స్థాపించారు. అనంతరం 2000 లో మద్దికాయల ఓంకార్ స్థాపించిన ఎం.సి.పి.ఐ లో ఆయన పార్టీని విలీనం చేశారు. ఆయన ఏ కమ్యూనిస్ట్ పార్టీలో కొనసాగిననూ అంతిమంగా ప్రజా సమస్యల విముక్తి కోసం అవిశ్రాంతంగా ఉద్యమించారు.

### బి.ఎన్. రెడ్డి చాలా సాదాసీదా..!

నిరాడంబర జీవితాన్ని గడిపారు. ఆయన తనకోసం ప్రత్యేకంగా సంపాదించుకున్నది ఏమి లేదు. భూస్వామ్య కుటుంబంలో జన్మించిన బి.ఎన్. రెడ్డి అదే భూస్వామ్య వ్యవస్థపై తిరుగుబాటు చేసి లక్షలాది ఎకరాల భూమిని భూస్వాముల బారి నుండి విముక్తి చేసి పేదలకు పంచడంలో అనేక పోరాటాలు నిర్వహించారు. ఆ రకంగా ఆయన ఎల్లప్పుడూ పేదల పక్షాన నిలిచి అణచివేత మరియు దోపిడి నుండి అణగారిన వర్గాల విముక్తి కోసం అవిశ్రాంతంగా పోరాడారు. 'కమ్యూనిస్టులను ఐక్యంగా చూడాలి' అని, 'ఆకలిదప్పులు లేని అసమానతలు లేని సమసమాజం ఆవిష్కరించబడాలి' అని ఆయన పరితపించారు. ఏడు దశాబ్దాలకు పైగా ప్రజా పోరాట ఉద్యమాల్లో జననేతగా వెలుగొందిన బి.ఎన్.రెడ్డి 2008 మే 9 నాడు మరణించారు. అంతిమంగా ఆయన తెలంగాణ సాయుధ పోరాట చరిత్రలో ప్రత్యేక స్థానాన్ని పదిలపరచుకోవడమే కాకుండా భారత కమ్యూనిస్ట్ ఉద్యమ చరిత్రలో ఆదర్శ కమ్యూనిస్ట్ గానూ వేనోళ్ళ కొనియాడబడుతున్నారు.

### తెలంగాణ సాయుధ పోరాటయోధుడు ....!

బి. ఎన్. రెడ్డి భూమి కోసం, భుక్తి కోసం, విముక్తి కోసం సాగిన తెలంగాణ సాయుధ పోరాటం నిత్యనూతన చైతన్య ప్రవంతిగా వెలుగొందుతూనే ఉంది.



ఆ తెలంగాణ సాయుధ పోరాటంలో భీంరెడ్డి నర్సింహారెడ్డి 'బి.ఎన్.రెడ్డి'గా ప్రాచుర్యం పొందారు. 'దున్నేవాడిదే భూమి' అంటూ నినదించి వంద ఎకరాల స్వంత భూమిని పేద ప్రజలకు పంచిన నిస్వార్ధ త్యాగశీలి బి.ఎన్.రెడ్డి. అనేక ప్రజా పోరాటాల్లో ఆయన నడుం బిగించి పేదల అభ్యున్నతి కోసం అహర్నిశలు ఉద్యమించారు.తెలంగాణ సాయుధ పోరాట నాయకులలో ఒకరుగా నిలిచిన బి.ఎన్. రెడ్డి ఉమ్మడి నల్లగొండ జిల్లాలోని ( ప్రస్తుత సూర్యాపేట జిల్లా ) తుంగతుర్తి మండలం కర్విరాల కొత్తగూడెంలో వందలాది ఎకరాలు కలిగిన భూస్వామ్య కుటుంబంలో 1922 మార్చి 15 నాడు భీంరెడ్డి రాంరెడ్డి, చొక్కమ్మ దంపతులకు జన్మించారు. ఆయన భూస్వామ్య కుటుంబంలో జన్మించినసూ ఆలోచనలు, ఆశయాలు మాత్రం సమ సమాజం వైపుగా పయనింపజేయడంతో క్రమంగా ఆయన తెలంగాణ సాయుధ పోరుబాట దిశగా ముందుకు సాగారు. స్థానిక భూస్వామ్యుల, జమీందారుల నిరంకుశత్వానికి, వెట్టిచాకిరి విధానానికి వ్యతిరేకంగా మరియు రజాకారుల అరాచకాలకు, ఆకృత్యాలకు వ్యతిరేకంగా ప్రారంభమైన తెలంగాణ సాయుధ పోరాటంలో 'తెలంగాణ ఉద్యమానికి సాయుధ సేనాని'గా నిలిచి ఉద్యమ చివరి దశ వరకు ఆయన వీరోచిత పోరాటం సాగించారు.

### బి.ఎన్.రెడ్డి భారత కమ్యూనిస్ట్ పార్టీ ( సి.పి.ఐ )..!

లో చేరి క్రమంగా కీలక బాధ్యతలు నిర్వహించారు. 1957 లో తుంగతుర్తి నియోజకవర్గం నుండి బి.ఎన్.రెడ్డి శాసన సభ్యునిగా గెలుపొందారు. భారత కమ్యూనిస్టు పార్టీ చీలిన తర్వాత ఆయన భారత కమ్యూనిస్టు పార్టీ (మార్క్సిస్ట్ ) లో చేరారు. 1967 లో సూర్యాపేట నియోజకవర్గం నుండి శాసన సభ్యునిగా గెలుపొందారు. 1971 లో జరిగిన లోక్ సభ ఎన్నికల్లో బి.ఎన్.రెడ్డి సి.పి.ఎం పార్టీ నుంచి మొదటిసారి పోటీచేసి పార్లమెంట్ సభ్యుడుగా విజయం సాధించారు. 1977 మరియు 1980 లలో జరిగిన లోక్ సభ ఎన్నికల్లో బి.ఎన్.రెడ్డి ఓటమి చెందినసూ 1984 లో జరిగిన లోక్ సభ ఎన్నికల్లో నాలుగో సారి పోటీచేసి రెండోసారి పార్లమెంట్ సభ్యుడుగా విజయం సాధించారు. ఆ తర్వాత 1989 లో జరిగిన లోక్ సభ ఎన్నికల్లో బి.ఎన్.రెడ్డి మరోసారి ఓటమి చెందినసూ ఆ తర్వాత 1991 లో జరిగిన లోక్ సభ ఎన్నికల్లో ఆరవసారి పోటీచేసి మూడోసారి పార్లమెంట్ సభ్యుడుగా విజయం సాధించారు. ఆ రకంగా ఆయన రెండుసార్లు శాసన సభ్యుడు గాను మరియు మూడు సార్లు పార్లమెంట్ సభ్యుడు గాను గెలుపొంది సరికొత్త చరిత్రని సృష్టించారు.

### అసెంబ్లీ మరియు పార్లమెంటు సమావేశాలకు...!

బి.ఎన్.రెడ్డి ఎప్పుడూ ప్రభుత్వ వాహనాల లోనే ప్రయాణించారు. అసెంబ్లీ మరియు పార్లమెంటులలో సామాన్యులు ఎదుర్కొంటున్న అనేక సమస్యలను ఆయన లేవనెత్తి వాటి పరిష్కారాల దిశగా ముందుకు సాగి భావితరాలకు ఆదర్శంగా నిలిచారు. ఆయన తన 'పాతిక సంవత్సరాల పాటు మచ్చలేని కమ్యూనిస్టు ప్రజాప్రతినిధి'గా పేరు ప్రఖ్యాతులు పొందారు. ఈ తరం రాజకీయ నేతలు అలాంటి నేతల జీవితాల నుంచి ఆదర్శాలు స్వీకరించి పాటించాల్సిన అవసరం ఎంతైనా ఉంది.'సామాజిక న్యాయం లక్ష్యంగా రాజ్యాధికారం కోసం రాజీలేని పోరాటం సాగించాలి' అని బి.ఎన్.రెడ్డి 1996 లో సూర్యాపేట పట్టణంలో భారీ ప్రదర్శనను నిర్వహించారు. ఆయన 1997 లో సి.పి.ఎం పార్టీని విడనాడి సి.పి.ఎం ( బి.ఎన్) స్థాపించారు. అనంతరం 2000 లో మద్దికాయల ఓంకార్ స్థాపించిన ఎం.సి.పి.ఐ లో ఆయన పార్టీని విలీనం చేశారు. ఆయన ఏ కమ్యూనిస్ట్ పార్టీలో కొనసాగిననూ అంతిమంగా ప్రజా సమస్యల విముక్తి కోసం అవిశ్రాంతంగా ఉద్యమించారు.

# నేడే కామ దహనం

## పండగ ప్రాముఖ్యత.. ఆర్.రామ్మూర్తి

**రామారెడ్డి మార్చ్ 13 (ప్రజా జ్యోతి)** పురాణ గ్రంధాల ఆధారంగా చూడగా కామ దహనం.. పార్వతి దేవి పరమ శివుడిని వివాహం చేసుకోవడానికి సహయంగా శివుని తపస్సును భంగ పరచమని కామ దేవుడిని అడుగుతుంది. అప్పుడు కామదేవుడు ఆ తపస్సులో ఉన్నశివుడి ఏకాగ్రతను భంగం పరచడానికి అతనిపై పూలబాణం వదులుతాడు. తన తపస్సుకు భంగం కల్గించింది ఎవరా? అని ఆ పరమశివుడు తన త్రీనేత్రం దివ్యదృష్టితో చూడగా అదికామదేవుడని గ్రహించి తన ముక్కంటిని తెరిచి కామదేవుడి శరీరాన్ని భస్మం చేస్తాడు.



### కామదేవుని భార్య రతిదేవి

పరమ శివుడికి వద్దకెల్లి వేడుకోగా తిరిగి కామ దేవుడిని బతికిస్తాడు. శివుడు కామాన్ని దహించిన సంఘటనకు ప్రతీకగా కామదహనం చేయడమనే ఆచారం నేటికి కొనసాగుతు వస్తుంది. సహేతుకంగా గమనిస్తే మనిషిలోని కోరికలను దహింపజేసుకుని మానసిక ఆరోగ్యాన్ని,పెంపోందించుకోవాలనేదే ఈ పండగలోని అంతరార్ధం.రంగులు చల్లుకోవడంలో ఆంతర్యం.

### హిరణ్య కశపుడి చెల్లెలు అయినా హెూలిక

రాక్షసి చనిపోవడం వల్ల ఆమె బాధలనుంచి విముక్తి అయినందుకు సంతోషంగా రంగులు చల్లుకొని తమ ఆనందాన్ని వ్యక్తపరుస్తు హెూలిక మహెూత్సవాన్ని ఆనాడు రఘు మహారాజు రాజ్యంలోని ప్రజలు జరుపుకున్నారు. ఆహెూలిక మహెూత్సవం నాటినుంచి నేటివరకు కొనసాగిస్తు ప్రజలు ఒకరిపై మరోకరు రంగులు చల్లుకొని ఆనందోత్సవాల మధ్య హెూలీ సంబురాలను జరుపుకుంటున్నారు.

### కాముడుని పరమేశ్వరుడు భస్మీపటలం

అంతర్లీనంగా మానవజాతికి ఒక సందేశం కనబడుతుంది. కాముడు ప్రతీ మనిషిలోను అదృష్య రూపంలో అంతట వ్యాపించి ఉంటాడు. ప్రతి మనిషిలో అంతర్లీనంగా దాగి ఉన్న అరిష్వర్గాలైన రాగ, ద్వేష, కామ, క్రోధ, మోహ, మాయ మొదలగు గుణాలను ప్రజ్వరిల్లకుండా అను నిత్యం అదుపు చేసుకుని మనస్సుని అధీనంలో పెట్టుకోవాలని సందేశం కనబడుతుంది. మనిషిలో కోరికలు గుర్రంలా స్వారీ చేస్తే మనిషి భ్రష్టు పట్టి పోతాడు.మనిషిలోని రజో,తామస గుణాలను పారదోలి, సాత్విక గుణంతో జీవిస్తే మనిషి జన్మకు సార్ధకత లభిస్తుంది.భౌతిక కామ వాంఛలన్నీ తగలబెట్టి, ధర్మబద్ధంగా జీవితం గడపాలనే ఉద్దేశ్యంతో కామ దహనం యొక్క పరమార్ధం. మన భారతీయ హిందూ సాంప్రదాయ, ఆచార వ్యవహారాలలో పండగలు అనేవి ఆయా పర్వదినానికి సంబంధించిన ఒక ప్రత్యేక తిధి, నక్షత్ర రోజులలో తెలుగు నెలల ఆధారంగా వేడుక జరుపుకోవడం జరుగుతుంది.

ప్రతి సంవత్సరం ఇది పునారావృతం అవుతుంది. ఒక





ప్రత్యేకమైన పండుగను అదే ప్రత్యేకమైన రోజు

### నేడు ఎందుకు జరుపు కోవాలి

జ్యోతిష ఆధారంగా తెలుస్తుంది. ప్రస్తుత హెూలీ పండగ అనేది ఎప్పుడు,ఏలా జరుపుకోవాలి అనే విషయంలో ధర్మసింధు,నిర్ణయ సింధు మొదలగు ప్రామాణిక గ్రంధాల ఆధారంగా వివరణ పరిశీలించి చూడగా కామదహనం అనేది పాల్గుణ మాస, పౌర్ణిమ రోజు చేయాలని నిర్ణయం చేసారు, అందుకే కాముని పున్నమి అనే పేరు వచ్చింది. ఈ పండగను యావత్ భారత దేశ ప్రజలు అన్ని ప్రాంతలవారు ఆనందంగా జరుపుకుంటారు.

పున్నమి పేరిట సంబరాలు జరుపుకుంటారు.కార్తీకంలో దీపారాధనకు, మాఘ మాసంలో పుణ్యస్నానాలకు ఎంతో విశిష్టత ఉంది. ఇక, విష్ణువుకు ప్రీతికరమైన ఫాల్గుణంలోశ్రీమన్నారాయణను ఆరాధించే వారికి సకల సంపదలు కలుగుతాయి సతీవియోగంతో విరాగిలో మారిన పరమేశ్వరుడికి హిమవంతుని కుమార్తెగా జన్మించిన పార్వతితో వివాహం జరిపించాలని దేవతలు నిర్ణయించారు. దీంతో పార్వతీదేవిపై పరమశివుడి దృష్టి నిలిచేలా చేయమని మన్మథుని సాయం తీసుకున్నారు.మన్మథుడు శివుడిపైకి పూల బాణాన్ని ప్రయోగించి, తపోభంగం కలిగించాడు. తపో భంగంతో తీవ్ర ఆగ్రహావేశాలకు లోనైన శివుడు మూడో కన్ను తెరిచి మన్మథున్ని భస్మం చేస్తాడు. అలా కోరికలు దహింపజేసిన రోజు

### కామదహనం మన్మథుడి బొమ్మను గడ్డితో

శాస్త్రీయ కారణాల గురించి చెప్పుకుంటే వసంత కాలంలో వాతావరణం చలి నుంచి వేడికి మారుతుంది. దీనివల్ల వైరల్ జ్వరం, జలుబు లాంటి వ్యాధులు ప్రబలుతాయి. కాబట్టి కొన్ని ఔషధ మొక్కల నుంచి తయారు చేసిన సహజమైన రంగులు కలిపిన, నీటిని చల్లుకోవడం వల్ల ఈ వ్యాధుల వ్యాప్తి తగ్గుతుందనేది ఒక వాదన. కుంకుమ, పసుపు, బిల్వాలను ఉపయోగించి ఆయుర్వేద వైద్యులు ఔషధ వనమూలికలను తయారు చేస్తారు. తడి రంగుల కోసం, మోదుగ పువ్వుల్ని రాత్రంతా మరిగించి అవి పసుపు రంగులోకి మారేంత వరకు ఉంచుతారు, అది ఔషధ లక్షణాలు కలిగి ఉంటుంది. కారణాలు ఏవైనా రంగుల పండుగ హెూలీ అంటే అందరికి ఎంతో ఉత్సాహం. చిన్న, పెద్ద అనే తారతమ్యం లేకుండా స్నేహితులు, బంధువులతో ఎంతో ఆనందరంగా, ఉత్సాహంగా ఈ పండుగను జరుపుకుంటారు.:::